మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

నియమ నిబంధనలకు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ : జిల్లా కలెక్టర్

జిల్లా ఉన్నత అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ సూచనలు,నియమ నిబంధనల మేరకు వనపర్తి జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నెలకోల్పనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ సమావేశమై జిల్లాలో ఎన్ని అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేయాలి, వాటిలో ఏ ఏ ప్రాంతాలను కలపాలి అనేది కమిటీలో చర్చించారు. వనపర్తి ,కొత్తకోట, పెబ్బేరు, కలిపి ఒక అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ,ఆత్మకూరు,అమరచింత కలిపి రెండో అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలుగా ఏర్పాటు చేసేందుకు కమిటీ నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ మున్సిపల్ ప్రాంతాలతో పాటు చుట్టుపక్కల ఉన్న రెవెన్యూ గ్రామాల ,లే అవుట్ లు ఎక్కువగా ఏర్పడి అభివృద్ధి చెందుతున్న రెవెన్యూ గ్రామాలను అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో కలపనున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లో కలపనున్నట్లు తెలిపారు. జిల్లాలో రెండు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ లు ఏర్పాటు చేసి ప్రతిపాదనలు రాష్ట్ర ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్,డి.పి.ఒ సురేష్,మున్సిపల్ కమిషనర్లు,టౌన్ ప్లానింగ్ అధికారి, డి.ఎల్.పి.ఒ తదితరులు పాల్గొన్నారు.

ఐలమ్మ ఆశయ సాధనకు

కృషి చేయాలి...

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి

ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ని పురస్కరించుకొని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్‌జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, డీసీసీబీ చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, డీఎఫ్ఓ రోహిత్‌గోపిడి, అదనపు కలెక్టర్ దేవ సహాయంలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జ్యోతి ప్రజ్వలన చేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో భూ స్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ పోరాట పటిమ మనందరికి స్ఫూర్తిదాయకమని, సామాజిక న్యాయం ఆత్మగౌరవం కొరకు ఆమె పోరాటం చేసిందన్నారు. ఆమె ధైర్య సాహసాలు నేటి తరం వారికి ఆదర్శమన్నారు. ఆమె పోరాట స్ఫూర్తిని నేటి తరం యువత పుణికిపుచ్చుకోవాలనే భావనతో ప్రభుత్వం చాకలి ఐలమ్మ జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఐలమ్మ ఆశయాలకు అనుగుణంగా పేదల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కోసం పోరాడిన వీరవనిత అని కొనియాడారు. మహిళ పోరాట శక్తికి ప్రతీకగా నిలిచిన ఐలమ్మ, దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా నిర్వహించిన రైతాంగ పోరాటానికి ఊపిరిపోసిన యోధురాలని గుర్తు చేశారు. ఐలమ్మచూపిన తెగువ, శౌర్యం, ధైర్యం ప్రతి ఒక్కరిలో ప్రేరణ కల్పించిందని తెలిపారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ జిల్లా అధికారి ఖాజానజీమ్, అలీ అప్సర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

ట్యాంక్ బండ్‌పై చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సీఎంతో చర్చిస్తా

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ

కమ్యూనిటీ హల్ ప్రహరీ గోడకు రూ.5 లక్షలు ఇస్తా

దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోటలో మాట్లాడుతున్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోట సెప్టెంబర్ 26 ప్రభాతవార్త :తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె స్ఫూర్తిని ప్రజలకు తెలిసేందుకు హైదరాబాదులోని ట్యాంక్ బండ్ పై చాకలి ఐలమ్మ విగ్రహ ఏర్పాటుకు సీఎం తో చర్చిస్తానని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో కొత్తకోట రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆమె చిత్రఎ టానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ...చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శమని,ఐలమ్మ పోరాట స్ఫూర్తినే తెలంగాణ ఉద్యమానికి ప్రేరణగా నిలిచి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. భూమి ,భూక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటమే...మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి స్ఫూర్తిగా నిలిచి ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు భూములు పంచిందని అన్నారు. ఎవరు కోరకుండానే ఐలమ్మ పోరాట పటిమ గుర్తించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా యూనివర్సిటీ ఐలమ్మ పేరు పెట్టారని,ప్రభుత్వంలో వారి కుటుంబాన్ని భాగస్వామ్యం చేసేందుకు వారి మనుమరాలని మహిళా కమిషన్ సభ్యురాలుగా నియమించిందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఇద్దరు రజక సోదరులు గతంలో బసవరాజు, సారయ్య, ప్రస్తుతం వీరపల్లి శంకర్ ఎమ్మెల్యేలుగా గెలుపొందారని తెలిపారు. రజకులను ఎస్సీలో చేర్చే అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు. అదేవిధంగా కొత్తకోట మున్సిపాలిటీ కేంద్రంలో రజక కమ్యూనిటీ హాల్ ప్రహరీ గోడ నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుండి తక్షణమే ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్,కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులు బోయెజ్,కృష్ణారెడ్డి,పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీను,రజక సంఘం అధ్యక్షులు బాలస్వామి, వెంకటేష్, బాలరాజు,శీను,కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గొల్లబాబు, ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి,బాబు లతీఫ్,బాల్ రెడ్డి,సుభాష్, రాజశేఖర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తూర్,తాటిపర్తిలను సందర్శించిన ఢిల్లీ బృందం..

భూత్పూర్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : భూత్పూర్ మండ లంలోని కొత్తూర్,తాటి పర్తి,కరివెన గ్రామాలను కేంద్ర ఆరోగ్య శాఖ ఢిల్లీ బృందం సభ్యులు గురువారం సందర్శించారు. 2022లో పంపిణీ చేసిన దోమ తెరల పనితీరును బృందం సభ్యులు పరిశీలించారు.కరివెన డ్యాం పరివాహక ప్రాంతాల లో భూత్పూర్ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో దాదాపు వెయ్యి దోమతెరలను పంపిణీ చేశారు.కార్యక్రమంలో బృందం సభ్యులు ఎన్‌సివీబీడీపీ డాక్టర్ పట్నాయక్,డాక్టర్ గోవిందర్,డాక్టర్ శ్రీకర్,తెలంగాణ మలేరియా అసిస్టెంట్ డైరెక్టర్,వైద్య,ఆరోగ్య అధికారి డాక్టర్ శశికాంత్,సీహెచ్ఓ అయూబ్‌ఖాన్,హెల్త్ అసిస్టెంట్ ప్రమోద్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

వివరాలు అడిగి తెల్సుకుంటున్న ఢిల్లీ బృందం సభ్యులు

వీరవనిత చాకలి ఐలమ్మ..

- ఐలమ్మ చరిత్రను భావితరాలకు అందిస్తాం..
- ఆమె విజయగాధ ప్రతి ఇంటా ప్రతిధ్వనించాలి
- చాకలీ ఐలమ్మ వర్ధంతిలో ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్ర బోయి
- మహబూబ్‌నగర్ గ్రీన్ బెల్ట్‌లో ఘన నివాళి

ఐలమ్మ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం, కలెక్టర్ విజయేంద్రబోయి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్26, ప్రభాతవార్త: చాకలి ఐలమ్మ వీర గాధలు సాహసోపేత చర్యలను తెలంగాణలోని ప్రతి ఇంట్లో వినిపించే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. చాకలీ ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఆయన జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయితో కలిసి పద్మావతీ కాలనీలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచానికి తెలంగాణ తెగువను, పోరాటాన్ని పరిచయం చేసిన ఐలమ్మ వీరనారి అని కొనియాడారు. చాకలి ఊలమ్మ చూపిన బాటలోనడుస్తూ తెలంగాణ మహిళలను శక్తివంతులుగా చేయడానికి తెలంగాణ ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, మహిళల గౌరవాన్ని పెంచేందుకు మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరును పెట్టడం చారిత్రాత్మకమన్నారు. అంతేకాక ఐలమ్మ కుటుంబ సభ్యురాలికి మహిళా కమిషన్ సభ్యురాలిగా చేసేందుకు చర్యలు తీసుకోవడం ఐలమ్మ కుటుంబాన్ని గౌరవించిన ఘనత తమ ప్రభుత్వానాదే అన్నారు. సమాజంలో సమభాగం ఉన్న మహిళల గౌరవాన్ని సమూన్నతంగా పేంచేందుకు వారిలో ఆత్మస్థైర్యాన్ని పోరటా స్ఫూర్తి నింపేందుకు ఇది దోహదపడుతుందన్నారు. చాకలి ఐలమ్మ ఆశయాలను చరిత్రను భావితరాలకు అందించేందుకు పాఠ్యపుస్తకాల్లో పొందుపరిచి అందిస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఇంటా చాకలి ఐలమ్మ విజయగాధను ప్రతిధ్వనిస్తూనే ఉంటుందన్నారు. కార్యక్రమంలో మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్,జిల్లా వెనకబడిన తరగతుల సంక్షేమ అధికారిని ఇందిర, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితామధుసూదన్‌రెడ్డి,వైస్ చైర్మన్ పెద్ది విజయకుమార్, కౌన్సిలర్లు వెంకటేశ్, ఖాజాపాషా,జిల్లా రజక సంఘం అధ్యక్షుడు దుర్గేశ్ పాల్గొన్నారు.

యువతను విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల చిన్నారెడ్డి

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : జిల్లాలోని యువతను విద్యతో పాటు అన్ని రంగాల్లో నైపుణ్యాభివృద్ధి సాధించేందుకు తనవంతు కృషిచేస్తానని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జిల్లెల చిన్నారెడ్డి అన్నారు. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో గురువారం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి యువజనోత్సవాలు నిర్వహించగా ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జిల్లాలోని 15 నుండి 29 సంవత్సరాల వయసు కలిగిన యువతకు సాంస్కృతిక,జానపద నృత్యం, జానపద గీతావన,వ్యాస రచన,చిత్రలేఖనం,ఉపన్యాస,కవిత్వం వంటి రంగాల్లో పోటీలు నిర్వహించి మొదటి,ద్వితీయ స్థానంలో వచ్చిన కళాకారులకు బహుమతులు ఇవ్వడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలకు పంపడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం ఈ సందర్భంగా స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాలతో నివాళులు అర్పించి మాట్లాడుతూ నేడు వీర నారి చాకలి ఐలమ్మ జయంతి ఉన్నదని మహిళలు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

స్వామి వివేకానందుని చిత్ర పటానికి పూల మాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న డా.జిల్లెల చిన్నారెడ్డి

విద్యార్థులు విద్యతో పాటు క్రీడలు,సాంస్కృతి కార్యక్రమాలలో సైతం రాణించాలని సూచించారు. జిల్లాలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఇప్పుడు ఉన్న ఇండోర్ స్టేడియాన్ని రెనోవేషన్ చేయించేందుకు కృషి చేస్తానని చెప్పారు. విద్యార్థులు పోటీ ప్రపంచంలో ఉన్నారని,పోటీని తట్టుకొని విజయాన్ని అందుకునే విధంగా జిల్లాలో నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం చదువుకొనే కాకుండా క్రీడలు,సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ వెర్ కార్యక్రమాలను తిలకించారు. జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి సుధీర్ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి సీతారం,జిల్లా ఇంటర్మిడియట్ నోడల్ అధికారి అంజయ్య,పి.ఈ.టిసురేందర్ రెడ్డి, మాజీ జడ్పీటిసి రాజేంద్ర ప్రసాద్,జిల్లా సీనియర్ కళాకారుడు డప్పు స్వామి విద్యార్థులు ,కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి

ఉద్యోగం కాదు.. బాధ్యతగా భావించాలి..

- రీజనల్ ఫారెస్ట్ స్పోర్ట్స్‌ట మీట్‌లో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్26, ప్రభాతవార్త: ఉద్యోగంగా కాకుండా మానవాళిని రక్షించే బాధ్యతగా భావించాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న రీజనల్ ఫారెస్ట్ స్పోర్ట్స్‌మీట్ -2024 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అడువులను పరిరక్షించే బాధ్యత ఫారెస్ట్ ఉద్యోగులపై ఉందన్నారు. అడవులకు నష్టం కలిగించే వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాలకు మన సంపద అందించే బాధ్యత అందరిపై ఉందన్నారు. అంతకముందు గౌరవ వందన స్వీకరించి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, డీఎఫ్‌వో సత్యనారాయణ, డీఎస్‌వో శ్రీనివాస్, ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి కురుమూర్తి, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి,లక్ష్మణ్‌యాదవ్, శివప్రసాద్‌రెడ్డి,నాగరాజు పాల్గొన్నారు. అనంతరం మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ దవాఖానలో వయోవృద్ధుల క్లీనిక్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా దవాఖానలో రోగులతో మాట్లాడారు. పరిసరాలను పరిశీలించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పాత పాలమూరు 11వ వార్డు దళితవాడ,తిమ్మసానిపల్లి కి చెందిన ఐదు ఇండ్లు నేలమట్టం అయ్యాయి. ఈ సందర్భంగా ప్రభుత్వం నుంచి వచ్చిన రూ.16500సహాయాన్ని ఎమ్మెల్యే యెన్నం క్యాంప్ కార్యాలయంలో అందజేశారు. వర్షాలపైట్ల అధికారం యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ప్రజలు మట్టి మిద్దెల్లో ఉండరాదని సూచించారు. పునరావాస కేంద్రాలను తరలించాలని అధికారులను ఆదేశించారు.

క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

సర్పంచ్ ఎన్నికల్లో

సత్తాచాటాలి

- ఎంపీ డీకే అరుణ

- జడ్చర్ల నియోజకర్గంలో సభ్యత్వాల నమోదు

మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణ

జడ్చర్ల, మిడ్జిల్, సెప్టెంబర్26, ప్రభాతవార్త: పార్టీని మరింత బలోపేతం చేస్తే వచ్చే ఎన్నికల్లో బీజేపీదే అధికారం అని, రానున్న సర్పంచ్ ఎన్నికల్లో సత్తాచాటాలని ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. జడ్చర్లతోపాటు మిడ్జిల్ నియోజక వర్గంలో ఏర్పాటు చేసిన సభ్యత్వాల నమోదు కార్యక్రమాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. క్రియాశీలక అభ్యర్థులు ఒక్కొక్కరు 100మందిని పార్టీలో చేర్పించాలని సూచించారు. భవిష్యత్‌లో భారతదేశం ప్రపంచంలో అగ్రగామిగా ఆర్థిక ప్రగతి సాధించాలంటూ ఇక్కడ బీజేపీ బలపడాలని తెలిపారు. దేశ యువత భవిష్యత్ బాగుపడాలంటే బీజేపీ సభ్యత్వాలు పెరగాలన్నారు. గత బీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై నాయకులు అలర్ట్‌గా ఉండాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్, నాగరాజు,తిరుపతి, మల్లేశ్ పాల్గొన్నారు.

సాయుధ పోరాటంలో

ఐలమ్మ పాత్ర కీలకం

జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్

చాకలి ఐలమ్మకు నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ సంతోష్, అధికారులు

గద్వాల , సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర విశేషమైనది, ఆమె మహిళా చైతన్యం మరియు శక్తికి ప్రతీక అని జిల్లాకలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. గురువారం ఐడిఓసి ఆవరణలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీరనారి, శ్రామిక పోరాట యోధురాలు చాకలిఐలమ్మ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి, బహుజన ఆత్మగౌరవానికి మరియు మహిళాచైతన్యానికి మార్గం చూపారని కొనియాడారు. ఆమె పోరాటం కేవలం వ్యక్తిగతంగా సాధించిన విజయం మాత్రమే కాకుండా, సమాజంలో అణగారిన వర్గాలకి ఒకగొప్ప ప్రేరణ గా నిలిచారనిఅన్నారు. తెలంగాణ -మిగతా4లో..

భూత్పూర్ ఎంఈఓగా ఉషారాణి..

భూత్పూర్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : భూత్పూర్ మండల విద్యాధికారిగా ఉషారాణి నియమితులయ్యారు. ఈ మేరకు ఉషారాణి బుధవారం రాత్రి ఉత్తర్వు అందుకున్నారు.ప్రస్తుతం భూత్పూర్ మండలం పోతులమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ ఎంగా పనిచేస్తున్న ఉషారాణి 1996లో మొట్టమొదటి సారిగా మహబూబ్‌నగర్ రూరల్ పరిధిలోని తిమ్మసానిపల్లిలో ఉపాధ్యాయు రాలిగా నియుక్తులయ్యారు.ఆ తదుపరి సీసీకుంట జెడ్పీహెచ్ఎస్‌లో జీహెచ్ఎంగాను,చల్లాఘన్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎంగా పనిచేసి,ఏడాది క్రితం నుంచి భూత్పూర్ మండలం పోతులమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎంగా పనిచేస్తూ పదోన్నతిపై భూత్పూర్ మండల విద్యాధికారిగా ఉషారాణి నియమితులయ్యారు.అంతకు ముందు జల్లా ఘన్‌పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎంగా పనిచేస్తునే జల్లాఘన్‌పూర్ మండల ఇంచార్జీ ఎంఈఓగా పనిచేసినట్లు భూత్పూర్ నూతన ఎంఈఓ ఉషారాణి తెలిపారు.ప్రభుత్వం,అధికారులు తనపై నమ్మకం ఉంచి ఎంఈఓగా తనకు అప్పజెప్పిన గురుతర బాధ్యతను అందరి సహకారంతో సమర్థవంతంగా నిర్వర్తిస్తానని ఉషారాణి తెలిపారు.

మున్సిపల్ కార్మికులకు వైద్య పరీక్షలు

అమరచింత డిఎంఆర్ ఆసుపత్రిలో మున్సిపల్, గ్రామపంచాయతీ కార్మికులకు వైద్య పరీక్షలు

అమరచింత సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : మండలంలోని వివిధ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమంలో భాగంగా గురువా రం అమరచింత డిఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఎంపీడీఓ, శ్రీనివాసులు మాట్లాడుతూ,మున్సిపల్,గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న కార్మికులు ఆరోగ్యం గా ఉండాలని లక్ష్యంతో స్వచ్ఛ తాహి సేవా కార్యక్రమంలో భాగంగా కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. కార్మికులు ఆరోగ్యం ఉండటం వల్ల గ్రామాలు,పట్టణ ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటాయని ప్రతి కార్మికుడు వైద్య పరీక్షలకు హాజరు కావాలని ఆయన కోరారు. అలాగే ప్రతి గ్రామంలో పరిశుభ్రత పాటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిఓ నరసింహులు డాక్టర్ రూప శ్రీ, ఆశ వర్కర్లు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

నిరక్షరాస్యత నిర్మూలించాలి:ఇంచార్జి కే.అనిత

బ్యాచింగ్ ప్రాఫార్మాను పంపిణీ చేస్తున్న ఎన్ఐఎల్పి ప్రాజెక్టు కో ఆర్డినేటర్ అనిత

గద్వాల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంలో భాగంగా జోగులాంబ గద్వాల జిల్లా ఇంచార్జిగా కే.అనిత కళాశాల విద్యార్థులతో మాట్లాడుతూ గద్వాల జిల్లాలో గట్టు, కేటి దొడ్డి మండల మొదలగు ప్రాంతాల్లో నిరక్షరాస్యత ఎక్కువగా ఉందన్నారు. అందు చేత మీరందరూ ఈచ్‌వన్ టీచ్ టూ అనే నినాదంతో మీ తల్లిదండ్రులకు అక్షరాలు నేర్పించాలని కోరారు. వాలంటీర్లుగా పనిచేయాలని,కనీసం సంతకం చేయడానికి నేర్పించాలని కోరారు.మ్యాచింగ్, మ్యాచింగ్ అనే ప్రొఫార్మర్‌తో నీరీక్షణ జాబితా తయారుచేయాలని,వారికి అప్లికేషన్‌ఫామ్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. దానిని ఎలా పూర్తి చేయాలో కూడా తెలియజేసి విద్యార్థులు అందరూ వాలంటీర్లుగా తమ గ్రామాలలో ఉన్న నిరీక్షణ జాబితాను తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఆచార్యులు శ్రీవీరన్న, బండ్ల దేవేందర్ రెడ్డి, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంఈఓ నాగయ్యకు ఘనసన్మానం..

నాగయ్యను సన్మానిస్తున్న మండల ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు

భూత్పూర్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : భూత్పూర్ మండల విద్యాధికారిగా పనిచేసిన నాగయ్యను గురువారం మండల ప్రైవేట్ గుర్తింపు పొందిన పాఠశాలల కరస్పాండెంట్లు ఘనంగా సన్మానించారు.నాగయ్య స్థానంలో భూత్పూర్ ఎంఈఓగా పోతులమడుగు జెడ్పీహై స్కూల్ జీహెచ్ఎం ఉషా రాణిని ప్రభుత్వం నియమించింది. బదిలీపై వెళ్తున్న నాగయ్యను భూత్పూర్ ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు వెంకట్ క్రాంతి కుమార్(న్యూ ఎరా హైస్కూల్),సత్యనారాయణ(సత్యం)సాహితీ కాన్సెప్ట్ స్కూల్, గొదుగు వెంకటయ్య(ఠాగూర్ మెమోరియల్ స్కూల్),జె శ్రీనివాసులు(శ్రీ సరస్వతి విద్యా మందిర్-తాటికొండ),సురేందర్‌గౌడ్(దయానంద విద్యామందిర్ -అమిస్తాపూర్),కృష్ణమోహన్(సన్ రైజ్ గ్లోబల్ స్కూల్-అన్నాసాగర్),జాకీర్(విద్యా భారతీ స్కూల్-అన్నాసాగర్),చందు(మదర్‌థెరిసా స్కూల్-కరివెన) బదిలీవెళ్తున్న నాగయ్యను పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీఆర్పీ నాగేందర్,ఎమ్మార్సీ భవన్ ఇంచార్జీ ఇంతియాజ్,కంప్యూటర్ ఆసిస్టెంట్ కవిత పాల్గొన్నారు.

కూరగాయల మార్కెట్ కొరకు ఎమ్మెల్యేకు వినతి

ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న కూరగాయల వ్యాపారస్తులు

కొత్తకోట సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : గత కొన్ని సంవత్సరాలుగా కూరగాయల వ్యాపారస్తులు కూరగాయలు విక్రయించడానికి రైతు బజారు,చిరు వ్యాపారస్తులకు కూరగాయలు విక్రయించుకోవడానికి స్థలము లేకపోవడంతో గురువారం దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డికి వ్యాపారస్తులు కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ మార్కెట్ పాత గ్రామపంచాయతీస్థలంలో మార్కెట్‌ను నిర్మించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇప్పుడున్న మున్సిపాలిటీ చైర్మన్ సుకేషిని మీకు మార్కెట్‌ను ఆరు నెలల్లో పూర్తిచేయిస్తామని నమ్మబలికి మాకు ఉన్నటువంటి 12షాపులను నేలమట్టం చేశారని గుర్తు చేశారు.వాటికి మేము అద్దెచెల్లిస్తుంటిమని కూరగాయలు పెట్టుకోవడానికి భద్రత లేదని వినతిలో కోరారు.మాకుగ్రామపంచాయతీ స్థలంలోనే మార్కెట్ ఏర్పాటుచేసుకోవడానికి అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూరగాయల సంఘం అధ్యక్షులు నాగరాజు పాల్గొన్నారు.

వీడ్కోలు,ఆహ్వాన సన్మాన కార్యక్రమాలు..

ఎంఈఓలను సన్మానిస్తున్న పీఆర్‌టీయూ టీఎస్ భూత్పూర్ మండల శాఖ ఉపాధ్యాయులు

భూత్పూర్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : భూత్పూర్ మండల విద్యాధికారిగా పనిచేసిన నాగయ్యకు వీడ్కోలు చెబుతూ,నూతన ఎంఈఓగా వచ్చిన ఉషారాణికి ఆహ్వాన పలుకుతూ మండల పీఆర్‌టీయూ టీఎస్ కమిటీ సభ్యులు గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడు సత్తూర్ బాల్‌రాజ్‌గౌడ్,ప్రధాన కార్యదర్శి కృష్ణయ్యతో పాటు ఉపాధ్యాయులు పూలమాలలు,శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల విద్యాధికారులకు ఉపాధ్యాయ సంఘాలు సహకరిస్తున్నారని అన్నారు.మండలంలో ఉపాధ్యాయులు నిబద్ధతతో పని చేసి మంచిపేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు.భూత్పూర్ మండల విద్యాధికారిగా నాగయ్య సేవలు మరువలేని అన్నారు.ఉపాధ్యాయుల సమస్యలు ఎప్పటికప్పుడు సత్వరం పరిష్కరించాలని నూత నంగా ఎంఈఓగా పదవీ బాధ్యతలు చేపట్టిన ఉషారాణిని కోరారు.ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అసోసియేట్ అధ్యక్షుడు సాయిరాంరెడ్డి,ఉపాధ్యక్షుడు దస్తయ్య,రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు సురేష్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయిరాంగౌడ్,కొప్పోలు యాదయ్య,వీరేశ్,రాంప్రభు,సునీత,పద్మమ్మ, బాల్‌రెడ్డి,శశిధర్‌గౌడ్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో స్వచ్ఛతా హీ సేవ..

- పాల్గొన్న మున్సిపల్ కమిషనర్,మేనేజర్,స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ,ఆర్పీలు

చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న ఠాగూర్ మెమోరియల్ స్కూల్ విద్యార్థులు

తడి,పొడి చెత్త బుట్టలపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్,మేనేజర్ తదితరులు

భూత్పూర్,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త : స్వచ్ఛ సర్వేచ్ఛన్‌లో భాగంగా గురువారం భూత్పూర్ పట్టణంలోని బీసీ కాలనీలో ఉన్న ఠాగూర్ మెమోరియల్ స్కూల్‌లో పట్టణ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు.స్కూల్ కరస్పాం డెంట్ గొదుగు వెంకటయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సురేందర్‌రెడ్డి,మేనేజర్ శంకర్ నాయక్‌లు పాల్గొని స్వచ్ఛత గురించి ప్రసంగిసూ. విద్యార్థులు,వారి తల్లితండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ సురేం దర్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెలే దేశానికి పట్టుకొమ్మలని గాంధీజీ కలలు కన్న ఆశయాల మేరకు ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని అన్నారు.స్వచ్ఛతనే సేవ అని గాంధీజీ పేర్కొన్నారన్నారు. స్వచ్ఛత పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు కేంద్రం ఇచ్చిన పిలుపు మేరకు ప్రతి పాఠశాల,ప్రతి వాడలో స్వచ్ఛతా హీ సేవ పేరిట అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఇంటి పరిసరాల్లో చెత్తచెదారాలు లేకుండా చూడాలని సూచించారు. అక్షరాస్యులైన ప్రజలు,విద్యార్థులు కనీసం వంద మందికి ఆరోగ్యం, స్వచ్ఛత పట్ల అవగాహన కల్పించి,చెత్తను పొడి చెత్త, తడిచెత్తగా వేరు చేసి మున్సిపాలిటీ ఏర్పాటు చేసిన వాహనాలలో విధిగా వేసే విధం గా అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థులు,అధికారులు, సిబ్బందితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్ర మంలో మేనేజర్ శంకర్‌నాయక్,స్వచ్ఛ సర్వేచ్ఛన్ ఇంచార్జీ శివప్రసాద్,పాఠశాల కరస్పాండెంట్ గొదుగు వెంకటయ్య,ప్రిన్సి పాల్ కాడ్మూర్ ఛాముండేశ్వరి తో పాటు మున్సి పాలిటీ ఆర్పీలు ధనలక్ష్మి,సువర్ణ,విజయలక్ష్మి, శోభ,వసంత, పావని,సరస్వతి,అనురాధ,కల్పన,అమృత,జరీనా,బాలస్వామి, పాఠశాల ఉపాధ్యాయురాళ్లు సంధ్య,మహ్మమ్మది తదితరులు పాల్గొన్నారు.పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛతా హీ సేవకు సంబంధించిన చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ

జిల్లా సంక్షేమ అధికారి ఎం.సుజాత

గద్వాల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: జిల్లాలోని దివ్యాంగులకు సహాయ ఉపకరణాలను పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి ఎం.సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహిళ, శిశు, దివ్యాంగుల , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆలింకో సంస్థ కలిసి ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఈ శిబిరం రైతువేదిక గట్టు, 28.09.2024 తేదిన నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ప్రతి లబ్దిదారుడు కొన్ని ముఖ్యమైన పత్రాలను తప్పనిసరిగా తీసుకురావాలని, మొదటగా వారు కనీసం 40 శాతం వైకల్యం ఉన్నట్టు నిరూపించు సదరం సర్టిఫికేట్, ఆదాయ సర్టిఫికేట్ లేదా తెల్లరేషన్ కార్డు లబ్దిదారునికి లేదా వారి సంరక్షకులకు నెలకు రూ.22500 లేదా అంతకంటే తక్కువ ఆదాయం ఉన్నట్టు నిరూపించాలి. తీసుకురావాలని అన్నారు. అలాగే, ఆధార్‌కార్డు కాపీ, యుడిఐడి ప్రత్యేక వికలాంగ గుర్తింపు కార్డు దరఖాస్తుదారుని వయస్సు 16 సంవత్సరాలు కంటే తక్కువ ఉండరాదన్న విషయాన్ని గుర్తించుకోవాలని తెలిపారు. లబ్దిదారుని వైకల్యం కనబడే విధంగా ఉండే రెండు ఫోటోలు కూడా అవసరం. యుడిఐడి కార్డు లభ్యం కాకపోతే, దరఖాస్తుదారులు తమ దగ్గర ఉన్న సేవా కేంద్రంలో నమోదు చేసుకోని అందులో ఇచ్చిన కాపీని తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరయ్యే దివ్యాంగులు, తమ ద్రువపత్రములతో పాటు పైన పేర్కొన్న తేదీలో శిబిరం నిర్వహించే ప్రదేశంలో ఉదయం 9.00 గంటలకు హాజరు కావాలని అన్నారు. ముఖ్యంగా గత 3 సంవత్సరాలలో కార్యాలయం ద్వారా ఎలాంటి సహాయ ఉపకరణాలు పొందని వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

అయ్యప్ప ఆలయ నిర్మాణానికి సహకరించండి : మాజీ ఎంపీపీ

ఆయన నిర్మాణానికి సహకరించాలంటూ ఆత్మకూరు ఎంపీడీఓ కు విజ్ఞప్తి చేస్తున్న దృశ్యం

ఆత్మకూర్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని నూతనంగా నిర్మిస్తున్నటువంటి హరిహరపుత్ర అయ్యప్ప స్వామి ఆలయ దేవాలయ నిర్మాణానికి దాతలు విరివిగా సహకారం అందించాలని ఆత్మకూర్ మాజీ మండల పరిషత్ అధ్యక్షులు మొగలి శ్రీధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆతయ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసే కార్యక్రమంలో భాగంగా గురువారం రోజు ఆత్మకూరు ఎంపీడీఓ సుజాత ఎంపీ ఓ శ్రీరాంరెడ్డి తదితరులు కలిసి సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నవంబర్ మాసంలో ఆలయ నిర్మాణాన్ని ప్రారంభించేందుకు తాము శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నామని ఆలయ నిర్మాణంలో అయ్యప్ప స్వామి విగ్రహంతో పాటుగా సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి విగ్రహాలు గణపతి విగ్రహం అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహంతో పాటుగా ఆలయాన్ని అభివృద్ధి పరిచే ప్రతికార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు దాతలు సహకార అందించాలని కోరారు. ఇప్పటికే పూర్తికావస్తున్న ఆలయ నిర్మాణపనులకు మరో 20లక్షల రూపాలయల దాకా అవసరం అవుతాయని ఇంజనీర్లు చెప్పిన నేపథ్యంలో నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు దాతలు సహకార అందించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయనిర్మాణ కమిటీసభ్యులు జిన్నారం శ్రీనివాసులు,మండ్ల రామకృష్ణ భీమ్ రెడ్డి తదితరులతో పాటుగా పలువురు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రజాపాలన

మహిళా లోకానికి స్ఫూర్తి ప్రదాత,చాకలి ఐలమ్మ .. ఘనంగా నివాళులు అర్పించిన పెబ్బేరు కాంగ్రెస్ పార్టీ

ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

పెబ్బేరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : పెబ్బేరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ కాంప్లెక్స్ ముందు ఉన్న చాకలి ఐలమ్మ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు చేశారు. తెలంగాణ దిక్కారా స్వరానికి,మహిళ లోకానికి స్ఫూర్తి ప్రదాత, వీరవనిత తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాటం చేసిన దిశాలి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా పెబ్బేరు పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాట్లాడుతూ తెలంగాణ బహుజన చైతన్యానికి ,ఆత్మ గౌరానికి మహిళా శక్తికి ఎంతో స్ఫూర్తినిచ్చిందని ఆమె తెగువను ధైర్య సాహసాలను పలువురు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు స్మరించుకోవడం జరిగింది.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మండల అధ్యక్షుడు విజయవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కార్పాకుల వెంకట రాములు,మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,దయాకర్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి,మోతే రాముడు,మాజీ సర్పంచులు వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్, షకీల్, గంధం రంజిత్, గంధం రాజశేఖర్,రమణ,జిల్లా రజక సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహ కాంగ్రెస్ పార్టీ వివిధ స్థాయి నాయకులు,ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, చాకలి ఐలమ్మ అభిమానులు రజక సోదరులు,తదితరులు పాల్గొన్నారు.

రజక ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ జయంతి వేడుకలు..

పెబ్బేర్‌లో రజక ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు సి.కృష్ణయ్య ఐలమ్మ విగ్రహానికి పూలదండ వేసి ఘనంగా జయంతి ఉత్సవాలు జరిపారు. ఈ కార్యక్రమంలో నవీన్ కుమార్, మధు, శ్రీనివాసులు, రజక సోదరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో కార్మికులకు వైద్య పరీక్షలు

కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆత్మకూర్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : మున్సిపల్ కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు ఆత్మకూరు మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికులకు గురువారం రోజు పట్టణంలోని ఎంపీడీఓ కార్యలయంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు ఎంపీడీఓ సుజాత మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పనిచేసే కార్మికులు గాని మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే కార్మికులు గాని పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉంటేనే సమాజంలో ప్రతి ఒక్కరికి ఆరోగ్యకరమైన వాతావరణం అందజేయబడతారని ఆమె అన్నారు. సభ్యత్వ ఆదేశానుసారం పంచాయతీ మున్సిపల్ కార్మికులకు అవసరమైనటువంటి బూట్లు సబ్బులు, బ్లౌజులు, కార్మికులకు అవసరమైనటువంటి వస్తువులను సైతం అందజేస్తున్నట్లుగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎంపీ ఓ శ్రీరాంరెడ్డి తదితరులు పాల్గొనగా ఆత్మకూరు ప్రభుత్వ వైద్య సిబ్బంది కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా వీరనారి ఐలమ్మ జయంతి వేడుకలు

చాకలి ఐలమ్మ కు నివాళులు అర్పిస్తున్న ఎస్పీ శ్రీనివాసరావు, డిఎస్పీ సత్యనారాయణలు

గద్వాల ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:తెలంగాణ వీరవనిత, ధైర్య శాలి, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస్ రావు, కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా మొక్కవోని ధైర్యంతో ఐలమ్మ ఎదిరించిన తీరు అందరికి ఆదర్శమని ఐలమ్మ పోరాటాలను కొనియాడారు. ఆమె చేసిన పోరాట ఉద్యమమే తెలంగాణ సాయుధ పోరాటానికి స్ఫూర్తి అని మహిళా చైతన్యానికి, ఆత్మగౌరవానికి ప్రతిక అని మహిళలందరూ ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె.గుణశేఖర్, డిఎస్పి సత్యనారాయణ, సాయుధ దళ డిఎస్పి నరేందర్ రావు, అన్ని సర్కిల్ సిఐ, అన్ని పోలీసు స్టేషన్‌ల ఎస్సైలు, జిల్లా పోలీసు కార్యాలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీ రావుల గిరిధర్ తండ్రి దశదిన కర్మకు హాజరైన పోలీసు అధికారులు

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా కేంద్రంలో గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తండ్రి నిరంజనాచారి దశదిన కర్మకు హాజరైన వనపర్తి ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీవీరారెడ్డి వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వర్ రావు, డిసిఆర్‌బి డీఎస్పీ కృష్ణ కిషోర్, వనపర్తి టౌన్ సిఐ నాగభూషణం, కొత్తకోట సిఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాసులు, అప్పలనాయుడు, వనపర్తి స్పెషల్ బ్రాంచ్ ఎస్సై నరేష్ పెద్దమందడి ఎస్ఐ యుగందర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

తాహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

నివాకులర్పించిన తాహసీల్దార్, కార్యాలయ సిబ్బంది

ఇటిక్యాల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: వీరనారి శ్రామిక పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని గురువారం రెవెన్యూ కార్యాలయంలో తాహసిల్దార్ నరేందర్ ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ నరేందర్ మాట్లాడుతూ ప్రజల హక్కుల కోసం భూస్వాముల అక్రమాలకు వ్యతిరేకంగా పోరాడి బహుజన ఆత్మగౌరవానికి మహిళ చైతన్యానికి మార్గం చూపారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ మనోహర్, ఆర్ఐ బీమ్‌సేన్ రావు, కార్యాలయ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే గర్భిణి, బాలింతలు ఆరోగ్యకరం

అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామ అంగన్‌వాడి కేంద్రంలో అభియాన్ పోషక కార్యక్రమం

అమరచింత సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: పౌష్టికాహారంతోనే గర్భిణీ బాలింతలు ఆరోగ్యంగా ఉంటారని అమరచింత మండల ఐసిడిఎస్ సూపర్‌వైజర్ నర్మదా అన్నారు. గురువారం అమరచింత మండలంలోని పామిరెడ్డి పల్లె గ్రామంలో అంగన్‌వాడి కేంద్రంలో నిర్వహించిన అభియాన్ పోషణ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు వివిధ రకాలు చెందిన పోషకాహారాలు తయారు చేశారు. అలాగే అంగన్‌వాడి కేంద్రంలో ముగ్గులు, పూలతో అలంకరించారు. ఈ సందర్భంగా మండల సూపర్‌వైజర్, నర్మదా మాట్లాడుతూ అంగన్‌వాడి కేంద్రాల ద్వారా గర్భిణీ బాలింతలకు గ్రుడ్లు పాలు పోషక పదార్థాలు అందిస్తున్నామని ప్రతిరోజు లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. అలాగే మహిళలు గర్భస్థ సమయంతో ఆకు కూరగాయలు, గ్రుడ్లు, ఐరన్ మాత్రలు తప్పనిసరిగా వాడాలని గర్భిణీ బాలింతలకు అంగన్‌వాడి కేంద్రాలలో నిర్వహించే వైద్య పరీక్షల చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు

చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

కల్వకుర్తి, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: విన్నూర్ దొరల గుండెల్లో గుబులు పుట్టించిన వీరవనిత చాకలి ఐలమ్మ అని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌లు అన్నారు. తెలంగాణ వీరవనిత, తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను కల్వకుర్తి పట్టణంలో ఘనంగా నిర్వహించి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చాకలి ఐలమ్మను ప్రతి ఒక్క మహిళా ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని వారు పేర్కొన్నారు. ఆమె ఉద్యమ స్ఫూర్తిని ప్రతి ఒక్కరు పునికి పుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. చెమటొడ్చి పండించిన పంటను కళ్ల ముందే రజకారులఅండదండలతో పెత్తందారులు తీసుకెళ్తుంటే కన్నబిడ్డలకు బుక్కెడు బువ్వ పెట్టలేని స్థితిలో మాబ్రతుకులు ఎందుకని చలించిపోయి ఎలాగైనా రజకారుల పాలన,దౌర్జన్యాల నుంచి తెలంగాణ ప్రజలను విముక్తి చేయాలనే సంకల్పంతో నడం బిగించి ముందడుగు వేసిన వీరవనిత అని వారు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ జయంతి వేడుకలనుప్రభుత్వంఅధికారికంగా నిర్వహించడం చాలా సంతోషకరమన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు ఉన్నారు.

వెల్దండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి సంఘ నాయకులతో కలిసి గ్రామ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణపై సాయుధ రైతాంగ పోరాటానికి చాకలి ఐలమ్మ స్ఫూర్తినిచ్చారని ఆయన కొనియాడారు. భూమి, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు మట్ట వెంకటయ్యగౌడ్, పుల్లయ్య, రేవల్లిరంగయ్య, రామకృష్ణ, పురుషోత్తంచారి, శ్రీను, మల్లేష్, రాజేష్, దేవేందర్‌రెడ్డి, నాగయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

అమరచింత సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి వేడుకలు గురువారం అమరచింత మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ చిత్రపటానికి రజక సంఘం నాయకులు డ్రైవర్ శ్రీను,చాకలి సవరన్న ,కోరి శ్రీనివాసులు పూలమాలలె వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరంచాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో చేసిన త్యాగాలను వారు స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో వీరేశం వెంకటేష్ ,చిన్నవెంకటేష్,జన్ను అనిల్,జొన్నరాములు,ఇస్త్రీ అల్లేష్,కోరి కళ్యాణ్,దేవమ్మ, రాజన్న,ఎస్ లక్ష్మి,జయమ్మ,తాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్, సెప్టెంబర్21, ప్రభాతవార్త: ఆధిపత్య వర్గాల పెత్తందారి విధానాలకు వ్యతిరేఖంగా పోరాడి దొరలను గడీలన నుంచి ఉరికించి తెలంగాణ ప్రజల ఆస్తిత్వాన్ని ఆత్మగౌరవాన్ని కాపాడాఇన వీరవనిత చాకలి ఐలమ్మ అని బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌సాగర్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బీసీ సమాజ్ కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు శివన్న,పట్టణాధ్యక్షుడు రాజు,పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సారంగి లక్ష్మీకాంత్,కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షుడు బుగ్గన్న, నాయీ బ్రాహ్మణ సంఘం నాయకుడు డీకే నాయి, సవాలి సత్యం, యాదేశ్‌కుమార్, నాగరాజు, యాదయ్య, కేశవులు, చంద్రయ్య,గోపాల్, నర్సింహులు, చంద్రయ్య,తిరుపతయ్య పాల్గొన్నారు.

జడ్చర్ల ఘన ఐలమ్మకు నివాళి: జడ్చర్ల పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో బీసీ జాగృతి సేన ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఐలమ్మ వీర గాధలను ప్రతి ఒక్కరుతెలుసుకోవాలన్నారు. ఆమెస్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ సేన సభ్యులు వినయ్, నిరంజన్, గోనెల రాధాకృష్ణ, పాల్గొన్నారు.అదేవిధంగా జడ్చర్ల సిగ్నల్‌గడ్డ వద్ద చాకలి ఐలమ్మ చిత్రపటానికి జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ సారికారామ్మోహన్,బీఆర్ఎస్‌మండలాధ్యక్షుడురఘుపతిరెడ్డి,నాయకులు ఇంతియాజ్‌ఖాన్,ఉమాదేవి, వీరేశ్, కరాటే శ్రీను, వెంకటరెడ్డి, కృష్ణ పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ వనిత చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ

గోప్లాపూర్‌లో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పాన్‌గల్ సెప్టెంబర్26, ప్రభాతవార్త: మండలంలోని గోప్లాపూర్ గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గురువారం గ్రామానికి చెందిన స్థలదాత బుచ్చారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పుల్లారావు చేతుల మీదుగా విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం భూక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన వీర వనిత చాకలి ఐలమ్మ అని గుర్తు చేశారు. నేడు 129 వ జన్మ దినం సందర్భంగా విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం సంతోషకరమన్నారు. విగ్రహ ఏర్పాటుకు సహకరించిన విగ్రహ దాత రాష్ట్ర ఎక్సైజ్ అండ్ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఈ సందర్భంగ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దశరథం సాయిప్రసాద్ గౌడ్ రాజు గౌడ్ బాలకృష్ణ మల్లేష్ బాల్ రాం కృష్ణ తాలుకా యువజన సంఘం వర్కింగ్ గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉరి వేసుకొని ప్రభుత్వం కార్యాలయంలో ఉద్యోగి ఆత్మహత్య

గద్వాల సెప్టెంబర్ 26 ప్రభాత వార్త: కేంద్రంలోని కేఎల్ ఐ క్యాంపు లో గల ఇరిగేషన్ కార్యాలయంలో ఓ ప్రభుత్వ ఉద్యోగి ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పాడాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపి వివరాల ప్రకారం గద్వాలకు చెందిన అశోక్ కుమార్ 41 పెబ్బేర్ పీజేపీ కార్యాలయం ఇఇ డివిజన్ 1లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నడు ఇటీవల గద్వాల పీజేపీ కార్యాలయంలో పనిచేస్తున్న ఆయన పదోన్నతి పై పేబ్బేర్ డివిజన్ పీజేపీ కార్యాలయానికి బదిలీ అయ్యారు. గురువారం ఉదయం గద్వాల పీజేపీ కార్యాలయ గది తెరవడానికి వచ్చిన అటెండర్‌కు అశోక్ కుమార్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లుకనబడటంతోసంబంధిత అధికారులు సంఘటన స్థలానికి చేరుకుని మతృదేహాని పోస్టుమార్టంకు తరలించారు. మృతునికి భార్యతో పాటు కుమారుడు ఉన్నాడు. కాగ ఆశోక్‌కుమార్ ఆత్మహత్యకు గలకారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఖిల్లా తహసీల్దారుగా సుగుణ

ఖిల్లాఘణపురం సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : జిల్లా ఘణపురం మండలం తహశీల్దారుగా గురువారం సుగుణ బాధ్యతలు చేపట్టారు. వికారాబాద్ జిల్లా పరిగి నుండి బదిలీపై వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇక్కడ తహశీల్దారుగా విధులు నిర్వహిస్తున్న పాండు నాయకులు వనపర్తి కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లినట్లు చెప్పారు.

ఇరవై ఏండ్ల పోరాట ఫలితం

- పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్

జడ్చర్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్తః గత ఇరవై ఏండ్లుగా చేస్తున్న పోరాటానికి ఫలితంగానే పోస్టులు అప్ గ్రేడ్ అయ్యి పండితులకు పదోన్నతులు దక్కాయని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీశ్ పేర్కొన్నారు. గురువారం జడ్చర్లలోని జెడ్పీ హెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో తెలుగు కాంప్లెక్స్ సమావేశానికి వచ్చిన ఆయన భాషా పండితులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంకా కొంత మంది పండితులకు పదోన్నతులు దక్కలేదని, వారికి కూడా త్వరలోనే పదోన్నతులు లభించేలా కృషి చేస్తామన్నారు. 2005 నాటి ఆర్డినెన్స్ ద్వారా వచ్చిన యాక్ట్‌ను రద్దు చేయించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఖభాషా పండితుల విజయం' పుస్తకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి చేతులమీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీరాములు, ఉపాధ్యాక్షులు ఎల్లయ్య, జంగయ్య, కృష్ణ, రజిని,కృష్ణవేణి, మంజులాదేవి, శ్రీదేవి, తిరుపతమ్మ,సునీత,అరుణ,బలరాం పాల్గొన్నారు.

స్వచ్ఛత హీ సేవ భాగంగా ఆరోగ్య శిబిరం

గ్రామ పంచాయతీ, మున్సిపల్ సిబ్బందికి వైద్య పరీక్షలు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కరుణశ్రీ

పెబ్బేరు సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: పెబ్బేరు మున్సిపల్ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం ఆవరణలో మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులకు, పెబ్బేరు మున్సిపల్ సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు సుధారాణి వినీల పెబ్బేరు మున్సిపల్ సిబ్బంది 56 మందికి ,మండల గ్రామ పంచాయతీ సిబ్బంది 64 మందికి ఆరోగ్య పరీక్షలు రక్త పరీక్షలు చేసి, వారికి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ డిఆర్‌డిఓ నాగేంద్రం,మండల ఎంపిడిఓ రవీందర్,మున్సిపల్ చైర్‌పర్సన్ ఎద్దుల కరుణశ్రీ ,సాయినాథ,వైస్ చైర్మన్ కరెస్వామి,మున్సిపల్ కమిషనర్ అదిశేషు, వార్డ్ కౌన్సిలర్ లు, సిహెచ్ఓ అమృతమ్మ,లీలామ్మ, హెల్త్ సూపర్ వైజర్ పార్వతమ్మ, హెల్త్ అసిస్టేంట్ రాజశేఖర్,డిఈఓ రాజేష్ గౌడ్, ఎఎన్ఎం లు, ఆశ కార్యకర్తలు వివిధ గ్రామ పంచాయతీ సెక్రటరీ లు,వార్డ్ ఆఫీసర్ లు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలను సమీక్షిస్తున్న డిఆర్‌డిఓ, ఎంపీడీఓ

దేవీ శరన్నవరాత్రి ఉత్సవ కమిటీ ఎన్నిక

వెల్దండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి నిర్వహించే శరన్నవ రాత్రులకు ప్రతి యేటా ఉత్సవ కమిటీని ఎన్నుకొని ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. వెల్దండ మండల కేంద్రంలోని బుధవార్‌పేట ఆంజనేయస్వామి దేవాలయంలో గురువారం మండల ఆర్యవైశ్య సంఘం సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సమక్షంలో దేవీశరన్నవరాత్రి ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షులుగా పూరి అనిల్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా బిక్కుమండ్ల రాజు, కోశాధికారిగా పాలాది సంతోష్‌లను ఎన్నుకున్నారు.నూతనకమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి దేవీ శరన్నవరాత్రోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో మండల ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఆంజనేయులు, నాయకులు పూరి వజ్రలింగం, మిర్యాల రాజయ్య, పూరి రమేష్,శివ,ప్రసాద్, కుమారస్వామి, శ్రీనివాస్, కిరణ్, సైదులు, శ్రీనివాసులు, సంతోష్, పాండు, యాదయ్య తదితరులు ఉన్నారు.

ముదిరాజ్ కమిటీ నూతన భవనానికి రూ.2లక్షల విరాళం అందజేత

ముదిరాజ్ కమిటీ భవన నిర్మాణానికి విరాళం అందజేస్తున్న దృశ్యం

వెల్దండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: ఉమ్మడి మండల పరిధిలోని చంద్రాయన్‌పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి సింగిల్‌విండో చైర్మన్ జూపల్లి భాస్కర్‌రావు రూ.2 లక్షల విరాళాన్ని గ్రామ నాయకులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ భవన నిర్మాణాన్ని నాణ్యతగా చేపట్టి త్వరిత గతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలన్నారు. కార్య క్రమంలో మాజీసర్పంచ్ సత్తయ్య గౌడ్, జమ్ముల సత్తయ్య, రాఘయ్య, శ్రీనయ్య, మాణిక్యం, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు చిలికేశ్వరం శ్రీనయ్య, జమ్ముల వెంకటేష్, ఎండీ.సిరాజ్, శ్రీనివాస్‌గౌడ్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

వెల్దండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: మండలంలోని కుప్పగండ్ల గ్రామంలో బీఎంసీయూ అధ్యక్షులు శ్రీనునాయక్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనునాయక్ మాట్లాడుతూ పెండింగ్ పాల బిల్లులను సీఎం విడుదల చేయడంతో రైతులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

వెల్దండ, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: వెల్దండ మండలం బండోనిపల్లి గ్రామానికి చెందిన ఏకుల అర్జున్‌కు జీవనోపాధి కల్పనకై రూ.43వేలను టాస్క్ సీఓఓ, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి హైదరాబాద్‌లో అందించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు ఎల్లప్పుడు ఐక్యత ఫౌండేషన్ సేవలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాయని, ఎవ్వరికి ఎలాంటి ఆపద వచ్చిన ముందుంటానన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులతో పాటు గ్రామస్తులు రవి, ఉపేందర్, నరేందర్ తదితరులు ఉన్నారు.

బాధిత కుటుంబానికి ఎల్ఓసి భరోసా



ఎల్ఓసి అందజేస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

కొత్తకోట సెప్టెంబర్26 ప్రభాతవార్త: బాధిత కుటుంబాలకు ఎల్ఓసి ఎంతో భరోసా ఇస్తుందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అన్నారు. గురువారం కొత్తకోట మున్సిపాలిటీలో 14వ వార్డుకు చెందిన పద్మమ్మకి 2లక్షల 50వేల రూపాయల ఎల్ఓసి ని అందజేశారు. ఈ కార్యక్రమంలోమదనాపురం మార్కెట్ యార్డు చైర్మన్ రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పల్లెపాగ ప్రశాంత్,వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శులు ఎన్‌జె బోయేజ్,పి కృష్ణారెడ్డి,కోన రాజశేఖర్,కొత్తకోట పట్టణ అధ్యక్షులు మేస్త్రి శ్రీనివాసులు,సంద వెంకటేష్,సంజీవులు యాదవ్, గుంత రమణ,ముజీబ్,రామ్ లాల్, దేవరకద్ర సోషల్ మీడియా నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

కల్వకుర్తిరూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో కాసోజు అలివేలమ్మ మృతి చెందారు. మృతురాలి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ జిల్లెల్ల రాములు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతురాలి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ కొమ్మగోని రవిగౌడ్, వైస్ చైర్మన్ శ్యాం సుందర్‌రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎముక రవి, మదన శ్రీను, గణేష్, రామస్వామి, పరుశరాములు, శ్రీశైలం,తోటపల్లి శ్రీను తదితరులు ఉన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

వీర నారి చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తి ప్రదాత

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి

ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: తెలంగాణ వీర నారి చాకలి ఐలమ్మ గొప్ప స్ఫూర్తి ప్రదాత అని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి చిన్నారెడ్డి అన్నారు.చాకలి ఐలమ్మ 129వ జయంతిని పురస్కరించుకొని గురువారం ఉదయం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ తో కలిసి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి మాట్లాడుతూ నిజాం సర్కారు కాలంలో చాకలి ఐలమ్మ కౌలుకు భూమి తీసుకొని పండించిన పంటకు అన్యాయంగా శీస్తు అని చెప్పి దోచుకువెళుతుంటే మహిళ అయిన ప్పటికి వెరవకుండా అన్యాయానికి ఎదురొడ్డి పోరాడిందని ఆమె తో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలతో కలిసి ఒక ఉద్యమమే నడిపిస్తుందని గుర్తు చేశారు. అందుకే ఆమెను వీర నారి ఐలమ్మ అని పిలుపించుకున్నాముఅన్నారు. ఆ కాలంలో లోను ఎందరికో ఆదర్శమూర్తిఅయి ఉద్యమాలు చేసిందన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేని ఆ రోజుల్లో ఉద్యమకారులను ఒక్క తాటిపైకి తెచ్చి దేశ్ ముఖ్ లకు వ్యతిరేకంగా ఉద్యమం చేసిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం వీర నారి చాకలి ఐలమ్మ కు జయంతి ఉత్సవాలు ,వర్ధంతిని అధికారికంగా నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి,అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, బిసి సంక్షేమ అభివృద్ధిశాఖ అధికారి బి సుబ్బారెడ్డి,రాచల యుగేందర్‌గౌడ్ బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్,కోళ్ళ వెంకటేష్ దళిత నాయకులు,రజక సంఘ నాయకులు, తెనేటి ఆంజనేయులు, జిజె శ్రీనివాసులు, మహేష్ కుమార్, రవి, శ్రీనివాసులు ,సి కొండన్న, తిరుమల్, భీముడు,శ్యాం కుమార్, డిశ్రీను ఆర్మీ చంద్రమౌళి,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు నివాళులు అర్పించారు.

చిన్న వయస్సులోనే పుస్తకాలు రచించడం ఎంతో గొప్ప

■ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ■ విద్యార్థులు రచించిన దేవగన్నేరు కవిత పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

పుస్తకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే

వెల్దండ, సెప్టెంబర్26 ప్రభాతవార్త: వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామంలో యూపీఎస్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు స్వయంగా రచించిన దేవగన్నేరు పుస్తకాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ రాజు, కవి యాఖుబ్‌ల అధ్యక్షతన పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆదర్శంగా ఉండేందుకు గొప్ప పుస్తకాన్ని విద్యార్థులందరు కలుపుకొని దేవగన్నేరు పుస్తకాన్ని రచించడం మన నియోజకవర్గ ప్రాంతానికే గర్వకారణమన్నారు. చదువు ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని, సమాజంపై విద్యార్థులు ఆసక్తిని పెంచుకొని పుస్తకాలు రచించడం ఎంతో శుభసూచికమన్నారు. పెద్దల చరిత్ర చూస్తే వారు పుట్టకతోనే గొప్పవారు కాలేదని, వారి వారి పరిసితులను సమాజంలోని పోకడలతో తమ అలవాట్లను మార్చుకోని గొప్పవారిగా ఎదిగారన్నారు.సీఎం మన ప్రాంతం వారు కావడంతో మనం ప్రాంతం విద్య, వైద్యంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు. చిన్న వయస్సులోనే విద్యార్థులు పుస్తకాలు రచించడం ఎంతో గర్వకారణమన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాలతో ఘనంగా సన్మానించారు. కేంద్ర సాహిత్య అవార్డు గ్రహిత పగుళ్ల గోపాల్‌ను ఎమ్మెల్యే శాలువాలతోసన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద్రుడు, యూటీఎఫ్ మండల అధ్యక్షులు రాజేందర్‌రెడ్డి, సీఐ విష్ణువర్ధన్‌రెడ్డి, ఎస్ఐ కురుమూర్తి,మండల పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్, వెల్దండ గ్రామసర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి,మాజీ సర్పంచ్‌లు లక్ష్మయ్య ,కాలే లక్ష్మమ్మవెంకటేష్, నాయకులు సంజీవ్‌కుమార్ యాదవ్, మట్టవెంకటయ్యగౌడ్,మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ మల్లేష్, రవిగౌడ్, గ్రామస్తులు, పలువురు విద్యార్థులు తదితరులు ఉన్నారు.

రైతుల సమస్యలను పరిష్కరించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న

కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కే రాజన్న

అమరచింత సెప్టెంబర్26 ప్రభాతవార్త: చెరుకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించాలని కృష్ణవేణి చెరుకు రైతు సంఘం ఉఉమ్మడి జిల్లా అధ్యక్షులు,కే రాజన్న డిమాండ్ చేశారు. గురువారం అమరచింత మండలంలోని చంద్ర ఫుడ్ గ్రామంలో చెరుకు రైతుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చెరుకు రైతులు అప్పులు చేసి చెరుకు పండిస్తుంటే చెరుకు రైతులకు కృష్ణవేణి ఫ్యాక్టరీ యజమాన్యం చెరుకు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడంలో యజమాన్యం విఫలమైందని ఆయన అన్నారు. ఇప్పటికైనా కృష్ణవేణి ఫ్యాక్టరీ యజమాన్యం చెరుకు క్వింటాలుకు 4800 ఇవ్వాలని అలాగే లేబర్ కటింగ్ ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యమే భరించాలని చెరుకు రైతులకు సీరియల్ గా లేబర్ పంపాలని ఆయన అన్నారు. చెరుకు రైతులకు అధిక దిగుబడి వచ్చే విత్తనాలను బ్యాటరీ యజమాన్యం సరఫరా చేయాలని వేరు పురుగు వల్ల నష్టపోయిన చెరుకు రైతులను చెరుకు ఫ్యాక్టరీ యజమాన్యం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. చెరుకు పంటలకు ఫ్యాక్టరీ యజమాన్యం గిట్టుబాటు ధర కల్పించక పోవడం వల్ల చెరుకు దిగుబడి తగ్గిపోతుందని చెరుకు పంట ఎగుమతి పెంచడానికియజమమాన్యం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నూరు నల్లారెడ్డి ,శివారెడ్డి,జి సత్యరెడ్డి,శ్రీకాంత్‌పల్లె సత్యనారయణ బి.చంద్రుడు ,సుదర్శన్, ఆశోక్, శంకర్,భీమన్న,జయరాములు ,రామిరెడ్డి, ఆంజనేయులు, సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఖర్చులు లేని న్యాయం అందించడమే లోక్ అదాలత్ నిర్వహణ

ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గంట కవితా దేవి

గద్వాల, సెప్టెంబర్26 ప్రభాతవార్త: ప్రజలకు తక్కువ సమయంలో ఖర్చులు లేని న్యాయం అందించడానికి లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్, జడ్జ్ జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ కార్యదర్శి గంటా కవితా దేవి అన్నారు. గురువారం జిల్లాలోని కే ఎల్ ఐ క్యాంపులోని ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ కోర్ట్‌లో మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్ ఘనంగా నిర్వహిస్తున్నట్లు

బీఆర్ఎస్ నాయకులు కుట్రలు మానుకోవాలి

■ ప్రాజెక్టు పనులను ఎలా అడ్డుకుంటారో చూస్తా..

■ లక్ష మంది రైతులతో ఉదండాపూర్‌కు వస్తా : ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

మిడ్జిల్, సెప్టెంబర్26, ప్రభాతవార్తః బీఆర్ఎస్ నాయకులు ఉదండాపూర్ ప్రాజెక్టును ఆపే కుట్ర చేస్తున్నారని, పనులు ఎలా ఆపుతారో తాను చూస్తానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఫైర్ అయ్యారు. మిడ్జిల్ మండలంలో విద్యార్థులకు తన సొంత డబ్బులతో తయారు చేసిన షూస్ పంపిణీ చేశారు. అనంతరం కంచన్‌పల్లిలో ఏర్పాటుచేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఉదండాపూర్‌కు లక్ష మంది రైతులతో కదిలివస్తానని పనులను ఎలా అడ్డుకుంటారో చూస్తానని చెప్పారు. కర్వెన పూర్తయిన రేండేండ్లకు ఉదండాపూర్‌కు నీళ్లు వస్తాయని కానీ ముందుగా ఉదండాపూర్ ప్రాజెక్టు పూర్తి చేసి జడ్చర్ల నియోజకవర్గంతోపాటు రంగారెడ్డి జిల్లాలోని లక్ష్మీదేవిపల్లి వరకు 9లక్షల ఎకరాలకు నీళ్లందుతాయనే ఆలోచనతో సీఎం రేవంత్‌రెడ్డిని కోరానని పేర్కొన్నారు. తాను కోరిన విధంగానే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ముందుగా రూ.45కోట్లు విడుదల చేశారని చెప్పారు. ఉదండాపూర్ పూర్తయితే తనకు పార్టీకి మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నాయకులు కుట్రలు చేస్తున్నారని ఈ ప్రయత్నాలు మానుకోకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో తాసిల్దార్ రాజు, ఎంపీడీవో గీతాంజలి, ఎంఈవో సుధాకర్, నాయకులు అల్వాల్‌రెడ్డి, రబ్బాని, కృష్ణారెడ్డి, సాయిలు, నర్సింహ, రాజారెడ్డి, విజయ్, మల్లికార్జున్‌రెడ్డి, రవీం దర్‌రెడ్డి, పాండు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

అట్టడుగు వర్గాల పార్టీ...తెలుగుదేశం

◆ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు బి.రాములు

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా తెలగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నాడు కార్యకర్తలు సమావేశంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ మాజీ అధ్యక్షులు బి.రాములు మాట్లాడుతూ ప్రజలే దేవుళ్ళు సమాజమే దేవాలయం అన్న నినాదంతో అన్నగారు స్థాపించిన పార్టీ ఇది.అట్టడుగు వర్గాల నుండి అన్ని వర్గాలకు రాజకీయ చైతన్యం కలిగించింది. ఈ తెలగుదేశం పార్టీ నేటికి వన్నె తగ్గని కార్యకర్తల బలం నిండుగా ఉన్న పార్టీ భవిష్యత్ కార్య చరణ గూర్చి కార్యకర్తల, నాయకుల అభిప్రాయాల దృష్ట్యా తెలంగాణ తెలగుదేశం రాష్ట్ర పార్టీ కొత్త అధ్యక్షులు వారిని దసరా పండుగ సందర్భంగా నియమించాలని అలాగే పార్టీ సభ్యత్వ నమోదులు గతం కంటే భారీగా జరగాలని ఆ దిశగా ముందుకు వెళ్తామని ప్రజల సమస్యల పట్ల ముందుకు సాగుతామని అలాగే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలియజేస్తూ ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జెడ్పిటిసి వెంకటయ్య, షాకీర్ హుస్సేన్ అడ్వకేట్, ఎండీ దస్తగిరి, గోపాల కృష్ణ,బీసీ సెల్ రాష్ట్ర నాయకులు, హోటల్ బలరాం, సింగిల్ విండో డైరెక్టర్ బాలయ్య ,చిట్యాల బాలరాజు, రాధాకృష్ణ,కొత్త గొల్ల శంకర్ కొమారి గిరి, డి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పక్షాన నిలబడతాం!

◆ దశాబ్దాల చరిత్ర కలిగిన యూనియన్ ఐజేయూ

◆ త్వరలో జర్నలిస్టులకు కొత్త పాలసీ : టియుడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్

మాట్లాడుతున్న టియుడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్

జడ్చర్ల సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: 60 ఏళ్ల సుధీర్ఘ పోరాట చరిత్ర కలిగిన యూనియన్ ఐజేయు అని టియుడబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధుగౌడ్ తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐజేయు నియోజ కవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అతి త్వరలోనే ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో ఐజేయూ ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి జర్నలిస్టులకు సంబంధించి కొత్త పాలసీని ప్రకటించే అవకాశం ఉందన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికి న్యాయం చేసేలా లబ్ధి చేకూరేలా కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. పనిచేసే జర్నలిస్టులకే అక్రిడేషన్ ఇవ్వాలని, అక్రిడేషన్ పొందిన ప్రతి జర్నలిస్టులకు ప్రైవేటు దవాఖానాలో ఉచిత ట్రీట్మెంట్, ఇండ్ల స్థలాలు అందించేలా కసరత్తు జరుగుతుందని వెల్లడించారు. యూనియన్లకు అతీతంగా ఐజేయు పనిచేస్తుందని స్పష్టం చేశారు.నూతనంగా ఎన్నికైన కార్యవర్గం జర్నలిస్టుల సమస్యలపై పనిచేయాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.

ఐజేయు జడ్చర్ల నియోజకవర్గం కార్యవర్గం ఎన్నికల....

నియోజకవర్గ అధ్యక్షుడిగా రాచాల నరేందర్, ప్రధాన కార్యదర్శిగా సంబీప్ కుమార్

టియుడబ్ల్యూజే (ఐజేయు)జడ్చర్ల నియోజకవర్గం నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా రాచాల నరేందర్,ప్రధాన కార్యదర్శిగా సందీప్ కుమార్, కోశాధికారిగా పాలాది రమేష్, ఉపాధ్యక్షులుగా కరీం (విజయ క్రాంతి), రాజు (వెలుగు), శ్రీను, నాయక్ (లోకల్ గైడ్), నజీబ్ (వెలుగు), రాఘవేందర్(ఆంధ్రజ్యోతి) సహాయకార్యదర్శులు నిస్సార్ (దిశ), బనవ రాజ్(వార్త), నవీన్‌కుమార్ (జనంసాక్షి) పరంజ్యోతి(వార్త), మోయిన్ (సహారా ఇండియా) ఆర్గనైజింగ్ సెక్రటరీ: రఘు (ఆర్ టివి), **ఈసీ మెంబర్లు :** అహ్మద్ (తెలంగాణ ఎక్స్ప్రెస్) కృష్ణ (నవ తెలంగాణ) వేణు(మన ఊరు) సత్తార్ (ఏతేమర్)శ్రీకాంత్ (నవతెలంగాణ)మరపల్లి శ్రీనివాసులు (నవతెలంగాణ) కార్యక్రమంలో ఐజేయు జిల్లా అధ్యక్షుడు దండు దతేంద్ర, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు జెమిని శేఖర్,జాతీయ కౌనిస్సల్ మెంబర్ రవీందర్ రెడ్డి, అటాక్స్ కమిటీ సభ్యుడు అహ్మద్, జిల్లా కోశాధికారి మహేష్,ఎన్నికల వెంకట్, శ్రీనివాస్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన వర్కర్ కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తకోట సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కేంద్రంలోని జంగిడిపురం లో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విధులు నిర్వహిస్తున్న అవుట్ సోర్సింగ్ వర్కర్ మహిముదు గుండె పోటుతో మరణించారు. అతని కుటుంబ ఆర్థిక పరిస్థితి నిమిత్తం జిల్లా షెడ్యూల్డ్ కూలాల అభివృద్ధి శాఖ అధికారిణి ఎ నూషిత సూచన మేరకు సంక్షేమ శాఖ అధికారులు సిబ్బంది కలిసి 45 వేలు జమ చేసి ఆర్థిక సాయం చేశారు. ఎఎల్‌సిడిఒ కొత్తకోట వసతి గృహ సంక్షేమ అధికారులు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది కలిసి కొత్తకోట సంక్షేమ శాఖ అధికారి మల్లేశం చేతుల మీదుగా నగదును మృతుని భార్యకు అందజేశారు. భర్త చనిపోవడంతో ఉపాధి కోల్పోయిన కుటుంబానికి సంక్షేమ శాఖ మేము ఉన్నామని భరోసా ఇచ్చి ఆదుకోవడం గొప్ప విషయమని సాయం అందించిన అధికారులకు కటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారులు బెనర్జీ, జిసి రాజు, ఆనంద్ జీ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సత్య నారాయణ,సుజాత, విద్యావతి,జ్యోతి అవుట్ సోర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుల సేవలు వెలకట్టలేనివి

పాన్‌గల్ సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : జిల్లాలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల సేవలు వెలకట్టలేనివని మండల ప్రత్యేక అధికారిణి డి ఆర్ డిఒ పి డి ఉమాదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో పంచాయతీ కార్మికులకు మండల ప్రాథమిక వైద్యాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు వారు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతిరోజు గ్రామాల్లో పారిశుద్ధ్యం కోసం నిరంతరం వారు చేస్తున్న పనులకు ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చినందుకు సహకరించాలన్నారు వారు చేస్తున్న కృషిని అభినందించి వారి ఆరోగ్యాలను సంరక్షించేందుకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యాధికారులు తారా శశాంక్ లారెన్స్ నాగరాజు, శ్రీకాంత్,ఎంపీడీఓ గోవిందరావు ఎంపీడీఓ రఘురాం,ఏపీఓ కురుమయ్య, హెల్త్ అసిస్టెంట్లు రామ్ చంద్రయ్య,మదన్‌గోపాల్,ఏఎన్ఎం లు నర్సమ్మ,నాగేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదండాపూర్ నిర్వాసితులకు నేనున్నా..

◆ పరిహారం చెల్లించాకే ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి

◆ న్యాయం చేయమంటే పోలీసులతో బెదిరిస్తారా..

◆ వారికి అన్యాయం జరిగితే ఊరుకోను..

◆ నిర్వాసితులకు ఎంపీ డీకే అరుణ భరోసా

జడ్చర్లలో రైల్వే ఆర్‌వోబీ పనులను పరిశీలిస్తున్న ఎంపీ డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్26, ప్రభాతవార్తః ఉదండాపూర్ నిర్వాసితులకు తాను అండగా ఉన్నానని పరిహారం చెల్లించమని అడిగితే బెదిరించి భయభ్రాంతులకు గురిచేయడం ఏంటని ఎంపీ డీకే అరుణ ప్రశ్నించారు. ఉదండాపూర్ నిర్వాసితులు మహబూబ్‌నగర్ క్యాంప్ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణకు కలిశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రాజెక్టు కోసం ఎనిమిదేండ్ల కిందటే భూసేకరణ జరిగినా నిర్వాసితులకు ఎందుకు పరిహారం ఇవ్వలేదని ఆమె ప్రశ్నించారు. పరిహారం ఇవ్వాలని అడిగితే పోలీసులతో బెదిరిస్తారా..ముందస్తు అరెస్టులు చేసి స్టేషన్లో కూర్చోబెడతారా..కేసులు పెడతామని భయపెడతారా..ఇదేక్కడి న్యాయమంటూ మండిపడ్డారు. భూములు ఇచ్చాము..పరిహారం ఇవ్వమనిఅడిగితే పాపమా అన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రాజెక్టు లక్ష్యం నెరవేరడం లేదని చెప్పారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు జీవో ఇప్పించిది తానేనని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డీపీఆర్ మార్చడం వల్లే ప్రాజెక్టుల్లో ఆలస్యం జరుగుతుందని, జూరాల నుంచి నీళ్లు తీసుకోవాల్సి ఉండగా మార్చడంవల్లే ఇబ్బందులుతలెత్తుతున్నాయని పనుల్లోనే జాప్యం జరుగుతుందన్నారు. నార్లాపూర్ లక్ష్మీదేవిపల్లి, ఉదండాపూర్ ఎక్కడా నిర్వాసితులకు పరిహారం అందలేదని చెప్పారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ ఏండ్లుగా పెండింగ్‌లో ఉందన్నారు. ఆనాడు ఇచ్చినా మాట ప్రకారం నిర్వాసితులకు రూ.25లక్షల ప్యాకేజీ ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట మార్చడం ఏంటని ప్రశ్నించారు. రూ.25లక్షల ప్యాకేజీ చెల్లించాల్సిందేనని తేల్చి చెప్పారు. రైతులను బెదిరించాలని చూస్తే ఊరుకోనని చెప్పారు.

మహబూబ్‌నగర్‌లో డీకే అరుణను కలిసిన ఉదండాపూర్‌లో నిర్వాసితులు

జడ్చర్ల రోడ్డుపై సమీక్షిస్తా : జడ్చర్లమీదుగా వెళ్తున్న జాతీయ రహదారి 167పై పూర్తి స్థాయిలో సమీక్షిస్తానని ఎంపీ డీకే అరుణ చెప్పారు. జడ్చర్లలోని సిగ్నల్ గడ్డ ఏండ్లుగా కొనసాగుతున్న నిర్మాణ పనులను, ఆర్‌వోబీ పనులను ఆమె పరిశీలించారు. పనుల నాణ్యతలో లోపాలున్నాయని ఇప్పటికే ఫిర్యాదులు అందాయని ఇదే విషయమై తాను నేషనల్ హైవే, ఆర్‌అండ్‌బీ అధికారులతోపాటు కాంట్రాక్టర్‌తోనూ మాట్లాడుతానన్నారు. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో రోడ్డు పనులు ఆలస్యంగా జరగడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసేలా తాను అధికారులతో మాట్లాడుతానని చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి శ్రీనివాస్‌రెడ్డి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సాహితీరెడ్డి, నాయకులు కిరణ్‌కుమార్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, ఎడ్ల బాలవర్ధన్‌గౌడ్, నాగరాజు,తిరుపతి, మల్లేశ్ పాల్గొన్నారు.

కుక్కలు బాబోయ్ కుక్కలు

◆ జడ్చర్లలో శునకాల స్వైరవిహారం

◆ విద్యార్థులు, ఇండ్ల వద్ద చిన్నారులపై దాడులు

◆ చిన్నారులను బయటకు పంపాలంటూ జంకుతున్న తల్లిదండ్రులు

◆ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించరా అంటూ ఆవేదన

జడ్చర్ల, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త: జడ్చర్ల మున్సిపాలిటీలో కుక్కల బెడద తీవ్రమైంది. పల్లెలు పట్టణాలు అనే తేడా లేకుండా ఎక్కడా చేసినా పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. కాలనీల్లో పిల్లలు, ద్విచక్ర వాహనదారులు వెళ్లేవారివెంట పరుగులు తీస్తుండడంతో ఆందోళన చెందుతున్నారు. గుంపులుగుంపులుగా సంచరిస్తుండడంతో భయాందోళనకు చెందుతున్నారు. పాదచారులు అయితే ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని నడవాల్సి వస్తున్నది. ఎప్పుడు ఏక్కడ ఏ ప్రమాదం జరుగుతుందో అంటూ చిన్నారులు, తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. గతంలో ఓ పాఠశాల విద్యార్థిని క్కుక్కలు వెంటపడి కరవడంతో స్థానికులు గుర్తించి వెంటనే పరుగులు తీసి విద్యార్థిని కాపాడారు. తల్లిదండ్రులు విద్యార్థినిని తీసుకొని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు కూడా చేశారు. ఇలా నిత్యం ఏదో ఒక చోట ప్రమాదం జరుగుతూనే ఉన్నాయి. ప్రాణాలు పోతే కానీ స్పందించరా అటూ స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే శునకాల సంఖ్య క్రమంగా పెరుగుతుండడంతో మరింత ఇబ్బందిగా మారింది.కుక్కల బెడదనుంచికాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

ఏ కాలనీలో చూసినా..: కుక్కుల దాడిలో చిన్నారులకు గాయాలు..వీధి కుక్కుల దాడిలో విద్యార్థికి గాయాలు ఇలాంటి వార్తలు నిత్యం వింటూనే ఉన్నాం..అయినా అధికారుల్లో చలనం లేదు.. కుక్కలు అనగానే ఇప్పుడు భయం పుట్టుకొస్తున్నది. జడ్చర్ల మున్సిపాలిటీలో శునకాలతో జనాలు ఇబ్బంది పడతున్నారు. పట్టణంలో పదుల సంఖ్యలో గుంపులుగా కుక్కలు సంచరిస్తూ జనాలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు జంకుతున్నారు. ఆడుకోవడానికి, కిరాణం దుకాణాలకు చిన్న పిల్లలను పంపడానికి సైతం భయపడుతున్నారు. ఇప్పటికే చాలాసార్లు కుక్కల దాడిలో గాయపడ్డ ఘటనలు ఉన్నాయి. అయితే చాలా వరకు ప్రాణనష్టం జరిగేంత సంఘటనలు చోటుచేసుకోలేదు. అయితే పిల్లల విషయంలో తల్లిదండ్రులు సైతంజాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. పిల్లలను ఒంటరిగా బయటకు పంపకుండా ఉంటే మంచిది. ఇటీవల జరిగిన పలు సంఘటనల్లో పిల్లలు వెళ్తున్న సందర్భంలోనే శునకాలు దాడి చేసినట్లు సీసీ పుటేజీల్లో కూడా రికార్డ్ అయింది. మున్సిపల్ అధికారులు వీధి కుక్కలను తరలించాలని కోరుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకునికుక్కల బెడదనుతొలగించాలని పట్టణవాసులు కోరుతున్నారు.శునకాలకు ఆపరేషన్ నిర్వహించివాటి ప్రొడక్షన్ నిలిపివేస్తే సమస్యకుచెక్ పడుతుందని నిపుణులు చెబుతున్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలి

◆ వనపర్తి అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్

వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కోర్ట్, ఆత్మకూర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నదని కావున జాతీయ లోక్ అదాలత్ లో సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరి ష్కారం చేసుకోవాలని వనపర్తి జిల్లా అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ సూచించారు. అలాగే జాతీయ లోక్ అదాలత్ లో రాజీపడే అవకాశం ఉన్న కేసులను లిస్ట్ అవుట్ చేసుకోవాలని, రాజీ పడదగిన కేసుల్లో ఇరువర్గాల వారిని పిలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడూ కలిసి మెలిసి ఉంటారు. కాబట్టి రాజీ మార్గమే రాజమార్గమని వారికి అర్థ మయ్యే విధంగా తెలపాలని జిల్లా సిబ్బందికి సూచించారు. అలా లిస్ట్ అవుట్ చేసిన కేసులలో అన్ని కేసులు రాజీ పడేటట్లు ప్రతి కోర్ట్ కాని స్టేబుళ్లు సిబ్బంది కృషి చేయాలని తెలిపారు. అలాగే న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరుచుకొని విధులు నిర్వహించాలని సూచించారు.జాతీయ లోక్ అదాలత్‌లో సాధ్యమైనంత వరకు ఎక్కు వ మొత్తంలో కేసులు రాజీ కుదిరేలా చూడాలని అన్నారు. కోర్టు విధులు నిర్వహించే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వ హించి రాజీ కాదగ్గ కేసులలో రాజీ శాతం పెంచాలని సూచించారు. కోర్ట్‌ఆవరణలో 28.09.2024 జాతీయలోక్ అదాలత్ నిర్వహించ బడుతుందని అన్నారు. కావున ఈ అవకాశాన్ని రాజీ కాదగ్గ కేసులు ఉన్నవారు సద్వినియోగించుకోవాలని అడిషనల్ ఎస్పీ సూచించారు.

మహిళా శక్తి పథకం వేగవంతం చేయాలి

◆ గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

సమావేశంలో మాట్లాడుతున్న గద్వాల జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్

గద్వాల, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త: మహిళా శక్తి పథకం లక్ష్యాల సాధనకు కార్యాచరణ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్సు హాల్ నందు మహిళా శక్తి పనుల పురోగతి పై బ్యాంకర్లు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా శక్తి పథకం క్రింద జిల్లాలోని అన్ని మండలాల్లో యూనిట్లు ప్రయోజనకరంగా, కొత్త ఆలోచనలతో,దీర్ఘకాలం ఉపయోగకరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా మైక్రో ఎంటర్‌ప్రైజెస్, స్కూల్ యూనిఫాం స్టిచింగ్ యూనిట్లు, బ్యాక్‌యార్డు ఫౌల్ట్రీ, ఫౌల్ట్రీ మదర్ యూనిట్లు , ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, మిల్క్ పార్లర్లు వంటి విభాగాల్లో నెలవారీగా యూనిట్లగుర్తింపు, స్థాపన,టార్గెట్లను సాధించేందుకు మండలాల వారీగా అధికారుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్ని యూనిట్లు గుర్తించబడ్డాయి.వాటిలో ఎన్ని గ్రౌండింగ్ పూర్తి చేశారు. ఇంకా ఏ యూనిట్లు పూర్తి కావలసి ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ యూనిట్ల అమలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా మైక్రో ఎంటర్‌ప్రైజెస్ చాలా తక్కువగా ఉన్నాయని, వీటిని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, లక్ష్యాలను త్వరగా చేరుకోవాలని ఆదేశించారు. అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లను ప్రతి మండలంలో రెండు ఎంబ్రాయిడరీ యూనిట్లు, బటన్ స్విచ్చింగ్ యూనిట్లు, కట్టింగ్ మెషిన్ యూనిట్లను గుర్తించాలని సూచించారు. అసిస్టెంట్ ప్రోగ్రామ్ మేనేజర్లను కమ్యూనిటీ కోఆర్డినేటర్లకు లక్ష్యాలను అప్పగించి, వారి పనిని పర్యవేక్షిస్తూ లక్ష్యాలను సాధించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ డిఆర్‌డిఒ నర్సింగరావు, ఎల్‌డిఎం అయ్యపు రెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మత్స్యశాఖఅధికారి షకీలాభాను, అడిషనల్ డిఆర్డిఒ నరసింహులు, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియా నాయక్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు రామ్మూర్తి, ఏపీఎంలు, డిపిఎంలు వివిధ శాఖల బ్యాంకు మేనేజర్లు మహిళా సంఘాల సభ్యులు ఉన్నారు.

శ్వేతాలక్ష్మారెడ్డి యాదిలో..

- రోగులకు పండ్లు పంచి..అనాథాశ్రమంలో అన్నదానం చేసి..

- ఘనంగా మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి శ్వేతారెడ్డి జయంతి

ఆశ్రమంలో అన్నదానం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న పార్టీ శ్రేణులు

జడ్చర్ల, సెప్టెంబర్26, ప్రభాతవార్తః మాజీ మంత్రి సీ లక్ష్మారెడ్డి జయంతిని ఘనంగా నిర్వహించారు. జడ్చర్ల నియోజకవర్గంలోని బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు ఆమె స్మరించుకున్నారు. తనువుచాలించిన 20రోజుల్లోనే జయంతి నిర్వహించడం అభిమానులను కలిచివేసింది. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను గుర్తుతెచ్చుకున్నారు.శ్వేతారెడ్డి జయంతి సందర్భంగా గురువారం జడ్చర్ల పట్టణంలోని సత్యేశ్వర వృద్ధాశ్రమంలో అన్నదానం నిర్వహించారు. అంతకముందు ఏరియా దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఇదే నెల 9న అనారోగ్యంతో తుదిశ్వాస వదలడం, ఇదే నెలలో ఆమె జన్మదినం ఉండడం తమను మరింత బాధకు గురిచేసిందని నాయకులు పేర్కొన్నారు. ఆమె ఎక్కడున్నా ఆత్మకు శాంతిచేకూరాలని ప్రార్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులు, అభియానులు, తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాటంలో ఐలమ్మ పాత్ర కీలకం

మొదటి పేజీ తరువాయి భాగం..

సమాజంలో విశేషంగా నిలిచిందని, తన ధైర్యంతో మహిళకు మార్గ దర్శకంగా నిలిచారని, ఆమె చూపిన ధైర్యసాహసాలను ప్రస్తావిస్తూ,తెలంగాణలో మహిళా చైతన్యాన్ని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని పునరుద్ధరించడంలో ముఖ్య పాత్ర పోషించారని అన్నారు. నేటి తరానికి ఆమె చూపిన మార్గం యువత, మహిళలు ఆదర్శంగా ప్రతి ఒక్కరూ తీసుకుని తమ జీవితాల్లో ధైర్యంగా ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ వీరభద్రప్ప, జెడ్పిసీఈఓ కాంతమ్మ, ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేశ్ బాబు, ఎస్సి సంక్షేమ శాఖ అధికారి సరోజమ్మ,అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రతి సోమవారం ప్రజావాణి

బాలానగర్, సెప్టెంబర్26, ప్రభాతవార్తః ఇకపై మండలం కేంద్రంలోనే ప్రజావాణి నిర్వహించనున్నట్లు బాలానగర్ ఎంపీడీవో విజయ కుమారి తెలిపారు. జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి ఆదేశాల మేరకు బాలానగర్ ఎంపీడీవో సమావేశ మందిరంలో ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తామని చెప్పారు. మండల ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ కోశాధికారికి సన్మానం

కొత్తకోట సెప్టెంబర్ 26 ప్రభాతవార్త : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఆవరణలో వనపర్తి జిల్లా ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైస్ మిల్ అసోసియేషన్ ట్రెజర్‌గా నియమితులైన విశ్వనాథ్ వెంకటరమణఘనంగా సన్మానించారు. వనపర్తి జిల్లా ఆర్య వైశ్య మహాసభ అధ్యక్షులు కల్వరాజు, మాజీ ఎంపీపీ వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళ విభాగ్ అధ్య క్షులు గుంత మౌనిక మల్లేష్,జిల్లా ప్రధానకార్యదర్శి దాదా లక్ష్మీ నారాయణ, కోశాధికారి విజయకుమార్, వనపర్తి జిల్లాలోని వివిధ మండలాల నాయకులు,పట్టణాలనాయకులు ,పెద్దలు,యువకులు పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మకు ఘన నివాళి

బాలానగర్, సెప్టెంబర్26, ప్రభాతవార్తః బాలానగర్ మండలం కేంద్రంలో రజక సంఘం మండలాధ్యక్షుడు చిట్యాల శంకర్ ఆధ్వర్యంలో గురువారం ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఐలమ్మ పోరాట స్ఫూర్తి ప్రతిఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు పొట్లపల్లి యాదయ్య, రాములు, రవికుమార్,జంగయ్య, వెంకటేశ్, భాస్కర్, ఆరెళ్ల యాదయ్య,కుర్వ శ్రీను, సత్యనారాయణ, నర్సింహులు, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.